

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 - పేజీలు 10


## పదవి విరమణ పొందినా మళ్లీ ఉద్యోగంలో చేరవచ్చు

# పురపాలక సంఘం నయా స్కీం




- పురపాలక సంఘం నయా స్కీం
- అవుట్ సోర్సింగ్ కార్మికులకు వరంగా మారనున్న టిఎంసి కొత్త పథకం
- ఇదే బాటలో మరికొంతమంది కార్మికులు

తెనాలి, మేజర్ న్యూస్: సాధారణంగా ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో కొంతకాలం పని చేసిన తరువాత పదవీ విరమణ అనేది సాధారణ అంశం.

03 పేజీలో

### నేడు మంగళగిరిలో

## మెగా జాబ్ మేళా

మంగళగిరి, మేజర్ న్యూస్: నగరంలోని వీటిజేఎం ఐవి టిఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 13వ తేదీ శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యం గా నియోజకవర్గ ఎమ్మెల్యే,

వివరాలు 2 లో

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన సినీ నిర్మాత బండ్ల గణేష్



మంగళగిరి,మేజర్ న్యూస్: సినీ నిర్మాత బండ్ల గణేష్ గురువారం ఉండ వల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. పాదయాత్ర సాగిన తీరును మంత్రి అడిగి తెలుసు కున్నారు. శ్రీవారి ప్రసాదం స్వీకరిం చారు. వైసీపీ హయాంలో చంద్రబాబు గారు అక్రమంగా అరెస్ట్ కావడం తో.. ఆయన విడుదలను కాంక్షిస్తూ షాద్ నగర్ నుంచి తిరుమలకు పాద యాత్రగా వస్తానని సినీ నిర్మాత బండ్ల గణేష్ మొక్కుకున్నారు. 23 రోజుల పాటు పాదయాత్ర చేసి శ్రీవారి మొక్కు చెల్లించుకున్నారు.

### మల్లేశ్వర స్వామి ఆలయం

## సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం

- చైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు
- ఘనముగా ధర్మకర్తలమండలి ప్రమాణస్వీకారోత్సవము
- ఆలయ పాలకమండలి ఛైర్మన్‌గా కోసూరు పూర్ణచంద్రరావు ఎన్నిక
- హాజరైన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నూతన పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవము గురువారం ఘనంగా జరిగింది. మొత్తం 13 మంది పాలకమండలి సభ్యులతో పాటు ఎక్స్ ఆఫిషియో

3 లో

## పల్నాడులో ఎడ్ల బల ప్రదర్శన సంస్కృతి, సాంప్రదాయం



- శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలి
- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

మాచవరం, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లాలో రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన సంస్కృతి సాంప్రదాయకంగా రైతులు నిర్వహించుకోవడం జరుగుతుందని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి దీవెనలు ప్రజలపై మెండుగా వుండాలని ఆయన అన్నారు. ఈ పోటీలకు ఎంఎల్ఏ 1లక్ష రూపాయలు ఇచ్చారు. న్యూ కేటగిరి విభాగంలో..... కృష్ణాజిల్లా విజయవాడ ఘంటసాల కు చెందిన మేకా మోహన్ ఎట్ల జత 34 08.8 అడుగుల దూరాన్ని లాగే మొదటి స్థానం, ప్రకాశం జిల్లా ఉప్పలపాడు మండలం యద్దిరాళ్ళ

3 లో

# నూతన కార్మిక చట్టాలు కార్మిక హక్కులకు విరుద్ధం

### జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు




గుంటూరు మేజర్ న్యూస్: ఉద్యోగుల కీలక డిమాండ్ల సాధనకై ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది.అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు సంఘీభావంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి గుంటూరు సిటీ అధ్యక్షులు ఎస్.పి.ఎస్.సూరి అధ్యక్షత వహించినారు.ఏపీ ఎన్జీజీవో జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కులను కాపాడటం సంఘం ముఖ్య ధ్యేయమని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతన సవరణను ఆలస్యం చేయడం అన్యాయం అని అన్నారు. నూతన కార్మిక చట్టాలు కార్మిక హక్కులకు విరుద్ధమని, వాటిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, మెమో57ను వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. నేటి నిరసన ప్రదర్శన కార్యక్రమానికి పరిశీలకులు గా విచ్చేసిన ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కిలారు జగదీశ్వరరావు గారులి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమం అవసరమని తెలిపారు. పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు చేయడం వారి గౌరవప్రద జీవనానికి అవసరమని పేర్కొన్నారు. పీఎస్యూలు, సొసైటీలలో 62 ఏళ్ల పదవీ విరమణ అమలు చేయడం సమానత్వానికి సంకేతమని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ శ్యాంసుందర్ శ్రీనివాస్, జేఏసీ నాయకులు, ఆరోగ్య విస్తరణాధికారుల సంఘ అధ్యక్షులు శేషగిరి రాజు, ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు గారు, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్స్ సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు,ప్రభుదాస్, గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమరావు , ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ , సిఐటియు నగర కార్యదర్శి ముత్యాలరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, దుర్గారావు,

3 లో

# కార్మికుల ఆశీస్సులతో పెరిగాను

**- హక్కుల కోసం పోరాటంలో అండగా ఉంటాను - సాగర్ సిమెంట్స్ కార్మికులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్సీ జంగా**



కార్మికులతో కలిసి ఫ్యాక్టరీ కార్యాలయంకు వెళ్తున్న జంగా

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ఇదే ఫ్యాక్టరీ లో కార్మికుడిగా పనిచేసా.. కార్మికుల ఆశీస్సులతోనే పెరిగాను..ఎన్ని ఇబ్బందులు వచ్చినా కార్మికులకు అండగా ఉంటాను..ఏందకైనా పోరాడతానని మాజీ ఎమ్మెల్సీ, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి కార్మికులకు హామీ ఇచ్చారు.వేతనాలు పెంచాలంటూ గత నాలుగు రోజులుగా పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని శ్రీనగర్ సాగర్ సిమెంట్స్ కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు సమ్మె కు దిగి ఆందోళన చేస్తున్న నేపథ్యంలో గురువారం ఫ్యాక్టరీ వద్ద కు వచ్చిన జంగా కృష్ణమూర్తి సమ్మె చేస్తున్న కార్మికులకు తన పూర్తి మద్దతు తెలిపారు.ఫ్యాక్టరీ అడ్మినిస్ట్రేటివ్ అఫీస్ వద్ద కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు.గత 40 ఏళ్ళు గా ఎంతోమంది నాతో సహా నాయకుల పోరాటాల ద్వారా ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు అండగా ఉండి యాజమాన్యాలను ఒప్పించి నిబంధనల ప్రకారం కార్మికులకు రావాల్సిన హక్కులను సాధించడం జరిగిందన్నారు.తాను మూడేళ్ల నుండి ఫ్యాక్టరీ వద్ద కు రావడం లేదని,జేపి గ్రూప్ నుంచి సాగర్ గ్రూప్ ఫ్యాక్టరీ ని టేకోవర్ చేసే సమయంలో పని విషయంలో,వేతనాల విషయం లో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వారికి ఎలాంటి ఇబ్బంది వచ్చిన వారి తరుపున తాము రావాల్సి వస్తుందని చెప్పినప్పుడు, మా కార్మికులకు ఏం కావాలో అవన్నీ మేం చూసుకుంటాం అని ఆ రోజు సాగర్ సిమెంట్స్ యాజమాన్యం మాట్లాడిందని,తీరా కుటుంబ పోషణ కష్టతరంగా ఉంది వేతనాలు పెంచాలని కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు ఆందోళన కు దిగే పరిస్థితులను యాజమాన్యం కల్పించిందని ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి గుర్తు చేశారు.తీరా మూడేళ్ల తర్వాత తాను ఫ్యాక్టరీ వద్దకు రావాల్సిన పరిస్థితులు యాజమాన్యం కల్పించిందని జంగా పేర్కొన్నారు.ఏది ఏమైనా కార్మికులు న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని జంగా యాజమాన్యాన్ని కోరారు.ఇక్కడ ఎన్ని రాజకీయాలు ఉన్న అంతిమంగా కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు వేతనాలు,ఇతర డిమాండ్ల సాధించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులకు విజ్ఞప్తి చేశారు.ఈ నెల 17,18 తేదీల్లో కార్మికుల విషయంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు యాజమాన్యం తో చర్చలు జరిపేందుకు నిర్ణయించారని, ఆయన నిర్ణయం మేరకు చర్చల్లో కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఎమ్మెల్యే తో మాట్లాడతానని జంగా తెలిపారు.అనంతరం ఫ్యాక్టరీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం లో హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ మేనేజర్ శంకరనారాయణ రెడ్డి తో చర్చించి కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక నాయకులు షేక్ షరీఫ్, గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్,మాశెట్టి బుజ్జి, జంగా సైదులు, వెంకటేశ్వర్లు,ఏసోబు,గద్దల వేదమణి తదితరులు పాల్గొన్నారు.




## లేబర్ కోడ్ రద్దయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుంది

కొల్లిపర, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దయ్యేంతవరకు ఉద్యమం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావనారాయణ తెలిపారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు కొల్లిపర మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి, తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భావనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు సంపద పెంచుతూ కార్మికులకు ఎంగిలి మెతుకులు వేస్తుందని విమర్శించారు. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటివరకు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం దుర్మార్గం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతుకు గిట్టుబాటు ధర లేకుండా మోడీ ప్రభుత్వం చేసిందని పేర్కొన్నారు. అంగన్వాడి ఆశ పంచాయతి కార్మికులు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కోట చంద్రశేఖర రావు, సిఐటియు మండల కన్వీనర్ ఎం జై ప్రద, కో కన్వీనర్ మల్లోల రమేష్, జి నిర్మల జ్యోతి, డి దీప్తి కే భవాని, ఎస్ వన్ లక్ష్మి, కే శ్యామలాదేవి, ఎం ఆదిలక్ష్మి, శ్యామలాదేవి, శాంతి శ్రీ, కె అనిత, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీలో బిజినెస్ ఫెస్ట్ అమేయ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'ఆమేయ'-26 పేరిట బుధవారం ప్రారంభమైన బిజినెస్ ఫెస్ట్ గురువారం సాయంత్రం ముగిసింది. వర్సిటీలోని పారీ స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు ఏటా ఈ తరహా బిజినెస్ ఫెస్ట్ ను నిర్వహిస్తుంటారు. మేనేజ్మెంట్ కోర్సులు చదివే విద్యార్థుల్లో సృజనాత్మక వ్యాపార ధృక్పథాలను అలవర్చాలన్న ఆలోచనతో అమేయ పేరిట బిజినెస్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నారు. బుధవారం వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ ఈ ఫెస్ట్ ను లాంఛనంగా ప్రారంభించారు. వివిధ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొన్న బిజినెస్ ఫెస్ట్ సరికొత్త అంకుర సంస్థల స్థాపనకు శ్రీకారం చుట్టింది. వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన మేనేజ్మెంట్ విద్యార్థులు 29 జట్లుగా ఏర్పడి నూతన వ్యాపార సంస్థల ఏర్పాటుకు ఆలోచనలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ బిజెనెస్ స్టాళ్ల ను పరిశీలించిన నిర్వాహకులు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ పల్లవి, ధీరజ్ లు విన్నర్ టైటిల్ ను దక్కించుకోగా, మానస్, ధనేష్కుమార్లు రన్నర్స్ గా నిలిచారు. ది బెస్ట్ మేనేజర్ టైటిల్ ను లయోలా కాలేజీ విజయవాడ విద్యార్థి శశాంక్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమాన్ని పారి స్కూల్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్ వీ రమణరావు పర్యవేక్షించారు. ప్రారంభ కార్యక్రమంలో కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా, ప్రొఫెసర్ కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత దిశగా కోవిడ్ ఫైటర్స్ సేవలు

**- మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు**

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: గత రెండు సంవత్సరాలుగా పేద మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ స్వయం ఉపాధికి తోడ్పడే కుట్టు మిషన్ల శిక్షణా శిబిరాన్ని కొనసాగిస్తూ వాళ్ళ నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న గుంటూరు ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. గురువారం గుంటూరులోని అంకమ్మ నగర్ లో కోవిడ్ ఫైటర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ల శిక్షణా శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు సంయుక్తంగా ప్రారంభించారు. కె.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ మానవ సేవే మాధవ సేవగా భావించి కోవిడ్ ఫైటర్స్ నేటికి 11 లక్షల మందికి అన్నదానం చేయడం, నిరుపేదలైన రోగులకు, క్షతగాత్రులకు ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించడం హర్షణీయమన్నారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ కోవిడ్ సమయంలో 40 మంది ముస్లిం యువతతో ప్రారంభమైన కోవిడ్ ఫైటర్స్ నేటికీ 6 వేలకు పైగా అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తూ మంచితనానికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్నా రన్నారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ దాదాపు 10 లక్షల జనాభా ఉన్న గుంటూరు నగరంలో టైలరింగ్ శిక్షణతో



నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా స్వయం ఉపాధి సాధించవచ్చని తెలిపారు. సామాజికవేత్త కనపర్తి రాఘవరావు ప్రసంగిస్తూ నిస్వార్థంగా బహుముఖ సేవలను అందిస్తున్న కోవిడ్ ఫైటర్స్ కు దాతలు తోడ్పాటును అందించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, కోవిడ్ ఫైటర్స్ నేతలు పటాన్ అల్లాబక్షు, పఠాన్ ముజీబ్, పఠాన్ హుస్సేన్ ఖాన్, టోపీ బాబు, ట్రైనర్ షేక్ అయేషా, మేకల రామారావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైలరింగ్ శిక్షణా తరగతుల నిర్వహణ నిమిత్తం డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు 5 కుట్టుమిషన్లు, కనపర్తి రాఘవరావు 2 కుట్టు మిషన్లు, కె.ఎస్ లక్ష్మణరావు పదివేల రూపాయల విరాళాన్ని ప్రకటించడం పట్ల కోవిడ్ ఫైటర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సివిల్ వర్క్స్ బిల్లులు నిధి పోర్టల్ ద్వారా ప్రాసెస్ చేయండి

**- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, అన్ని సివిల్ వర్క్స్ బిల్లులు తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయవలసి ఉంటుందని, అందరు ఇంజినీరింగ్ అధికారులు, ఆపరేటర్లు సదరు విధానంపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిధి పోర్టల్ లో వర్క్స్, బిల్లుల అప్ లోడ్ పై ఏపి సిఎఫ్ఎస్ఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, అకౌంట్స్, ఆడిట్ అధికారులు, ఆపరేటర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిపాలనలో, అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకతకు రాష్ట్ర ప్రభుత్వం నిధి పోర్టల్ ల్లో డిజిటల్ ఎం.బుక్, ఇతర వివరాలు అప్ లోడ్ చేయాలని మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సివిల్ పనులకు సంబంధించిన అన్ని దశలు అనగా పరిపాలనా అనుమతి, సాంకేతిక అనుమతి, ఒప్పందం నిర్వహణ, మెజర్మెంట్ బుక్ నమోదు, చెల్లింపుల ప్రక్రియలు పూర్తిగా నిధి మాడ్యూల్ ద్వారానే నిర్వహించబడున్నారు. ఇప్పటికే ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అన్ని క్యాడర్ అధికారులకు నిధి పోర్టల్పై ప్రాథమిక శిక్షణ ఇవ్వబడినప్పటికీ పనుల నాణ్యతను మరింత మెరుగుపరచడం, పనుల ప్రక్రియను వేగవంతం చేయుటకు, ఏపిసిఎఫ్ఎస్ఎస్ విభాగ నలుగురు సభ్యులతో కూడిన శిక్షణ బృందం ద్వారా శిక్షణ కార్యక్రమం జరిగిందన్నారు. శిక్షణ ద్వారా నిధి మాడ్యూల్లో సివిల్ పనుల నిర్వహణ మరింత సులభంగా, వేగంగా మరియు సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు.

## నేడు మంగళగిరిలో

# మెగా జాబ్ మేళా

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో 15 కు పైగా కంపెనీలు పాల్గొననున్నాయని, మొత్తం 590 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ వంటి అర్హతలున్న 18 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు గల నిరుద్యోగులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, ఫోటోలు, బయోడేటాతో పాటు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చునని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ 10 వేల నుండి రూ.50 వేల వరకు వేతనాలు లభించనున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు నైపుణ్యం పోర్టల్ (naipunyam.ap.gov.in) ద్వారా నమోదు చేసుకోవచ్చునని ఇతర వివరాలకు, సెల్:99667 88993,80745 97926,77805 88993 లలో సంప్రదించవచ్చు. జాబ్ మేళా రోజు ప్రత్యక్ష రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కావున నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# కోటప్పకొండ శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**- భద్రతా ఏర్పాట్లు, క్యూ లైన్లు, పార్కింగ్ ప్రదేశాలను తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పీ**

**- భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్ప కొండ లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ కృష్ణారావు తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రాంగణాన్ని, భక్తుల క్యూ లైన్లను పర్యవేక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శివరాత్రి నాడు ఆలయానికి పోటెత్తే సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీరు, నీడ, పారిశుధ్యం, పార్కింగ్ మరియు భద్రతా పరమైన అంశాల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించా రు. శివాలయాన్ని కూడా సందర్శించి క్యూలైన్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలు, కొండ మార్గాలు, క్యూ లైన్ల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరం గా చేపట్టాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను నియమించాలని సూచించారు.అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. మహాశివరాత్రి రోజున రాత్రి పూట భక్తులు కొండపైనే ఉండే అవకాశం ఉన్నందున, భద్రతా చర్యలు మరింత చేయాలని, పోలీసు, రెవెన్యూ, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదని, లిఫ్ట్ సమస్యలు, ఇతర విద్యుత్ సమస్యలు తలెత్తితే పరిష్కరించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ సమన్వయం తో ప్రజలకు సేవలు అందిస్తుందని, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుం డా, తిరునాళ్ల ఆద్యాంతం సమన్వయం చేసుకొని ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో, ఆలయ ఈవో, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్లేశ్వర స్వామి ఆలయం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి**



సభ్యునిగా ఆలయ ఉప ప్రధాన అర్చక పేటేటి ధనమహేశ్వర ప్రసాద్‌లచే ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రమాణ స్వీకారము చేయించారు. అనంతరతము యమ్.యల్.ఎ నరేంద్ర కుమార్ సమక్షములో సభ్యులు బాధ్యతలు చేపట్టినారు. దేవస్థానము నూతన చైర్మన్‌గా పాలకమండలి సభ్యులైన కోసూరు పూర్ణచంద్రరావును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. పాలకవర్గసభ్యులైన వరికూటి వీర సుధాకర్ ప్రతిపాదించగా మరో పాలకవర్గ సభ్యుడైన కంభంపాటి వెంకయ్య బలపరచటంతో పూర్ణచంద్రరావును చైర్మన్‌గా ఎన్నికైయారు. ఈ సందర్భముగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుచూ పెదకాకాని దేవస్థానము అభివృద్ధికి పాలకమండలి శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, , దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య, కొమ్మూరి మల్లికార్జున రావు, భైరపనేని ధనలక్ష్మీ , కొండలత , దూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణలక్ష్మి, వుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణవత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి, పేటేటి ధనమహేశ్వర ప్రసాదు -యక్స్ అఫిషియో సభ్యులు, జనసేన పొన్నూరు నియోజకవర్గ నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, దేవస్థాన పాలకమండలి మాజీ ఛైర్మన్‌లు, మాజీ సభ్యులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# నూతన కార్మిక చట్టాలు కార్మిక హక్కులకు విరుద్ధం

**మొదటి పేజీ తరువాయి**

కృష్ణ కిషోర్, నరసింహారావు, శ్రీనివాస్, విజయ్,సిటీ కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్ కుమార్ , మహిళా వింగ్ జిల్లా చైర్ పర్సన్ షేక్ తాజున్నిస్సా, కన్వీనర్ ఎం.విజయలక్ష్మి,సిటీ కార్యవర్గ సభ్యులు జీవి కోటేశ్వరరావు రామకృష్ణ, మురళీకృష్ణ, సాంబశివరావు, శ్రీనివాస రావు, వెంకటరెడ్డి, మరీలు, బెన్హర్ అన్ని శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్నాడులో ఎడ్ల బల ప్రదర్శన సంస్కృతి, సాంప్రదాయం

**మొదటి పేజీ తరువాయి**

ముప్పాల గ్రామం, చెందిన పుచ్చలపాటి శేషాద్రి చౌదరి ఎడ్ల జత 3403 అడుగుల దూరాన్ని లాగి రెండో స్థానం, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోట పాలెం గ్రామానికి చెందిన రామినేని రత్తయ్య చౌదరి ఎడ్ల జత 3000 అడుగుల దూరాన్ని లా గి మూడో స్థానం, గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన జిఎంఆర్ బుల్స్ ఎడ్ల జత 2857.4 అడుగులు దూరాన్ని లాగీ నాలుగో స్థానం, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు కి చెందిన పోతన లక్ష్మత చౌదరి ఎడ్ల చెత్త 2754.6 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానం, పల్నాడు జిల్లా ఎంసెంతల మండలం రెంటాల గ్రామానికి చెందిన పిన్నబోయిన ఈశ్వర ప్రణీమ్ యాదవ్ ఎడ్ల జత 2428.3 దూరాన్ని లాగి ఆరో స్థానం, నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి చెందిన కలకాండ ఎడ్ల జత 1445.10 ఏడు స్థానంలో నిలిచాయి. బహుమతులు వరుసగా 40వేలు, 30వేలు,25 వేలు,20వేలు ,15వేలు,11వేలు,10వేలు నగదు తో పాటు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రి మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్, పశు పోషకులు యా మని రామారావు,టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా మండల తెలుగు యువతతెలుగు యువత షేక్ అస్సాన్వలి, సర్పంచులు గుదే రామారావు , శివ పార్వతి సాంబశివరావు,పి.నరసింహారావు నరేంద్ర, గడిపూడి శ్రీకాంత్, మండల తెలుగు యువత షేక్ అసాన్వలి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, మాజీ డిసి చైర్మన్ వుసులూరి రామయ్య, జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఒంటరి హనుమంతరావు, చిట్టిప్రోలు నరసింహ రావు, అంజయ్య, జక్కా వాసు, కావాటి కోటేశ్వరరావు,నరేంద్ర, దస్తగిరి, జానీ భాష, రామిరెడ్డి, మల్లయ్య కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందినా మళ్లీ ఉద్యోగంలో చేరవచ్చు

**మొదటి పేజీ తరువాయి**

> దీనిపై మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడును వివరణ కోరగా ఆప్కాస్ క్రింద పనిచేస్తున్న కార్మికుల నమోదులో తప్పులు ఏమైనా జరిగివుంటే సంబంధిత పత్రాలు అందిస్తే సరిదిద్దే అవకాశం ఉంది. కార్మికురాలు చేసుకున్న దరఖాస్తు ఆప్కాస్ కు పంపాము. అనుమతి రావాల్సి ఉంది. అనుమతి రాకుండా విధుల్లోకి తీసుకోకూడదు. హాజరుపట్టిలో పేరు నమోదుపై విచారణ జరుపుతాం. శానిటరీ ఇన్స్పెక్టర్ బదిలీ విషయం తన ప్రమేయం లేదని వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. డివిజన్ కేటాయింపులో తనకు స్వేచ్ఛ ఉందన్నారు.

ఇప్పటికే ప్రభుత్వాలు పదవీ విరమణ వయస్సు గతంలో ఉండే 55 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల కాలపరిమితి పెంచారు. అ వయస్సుకే ప్రస్తుతం ఉన్న ఆరోగ్యం పరిస్థితుల దృష్ట్యా పదవీ విరమణ నాటికి పూర్తి స్థాయిలో విధులు నిర్వహించలేక పోతున్నారు. ఇటువంటి తరుణంలో అధికారులు పురపాలక సంఘంలో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నా కార్మికులకు తమ దగ్గర నున్న రికార్డుల ప్రకారం పదవీ విరమణ ముగుస్తున్నదని ముందస్తుగానే సదరు కార్మికులకు నోటీసులు జారీ చేసి విరమణకు సన్నద్ధం చేస్తున్నారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు కూడా వారు పనిచేసే ప్రాంతంలో తోటి పనివారు, అధికారులు సన్మానాలు చేసి సాగనంపడం అనవాయితీగా వస్తున్న పద్ధతి. కాగా ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పదవి విరమణ పొంది అధికారులచే సత్కారం అందుకున్న కార్మికురాలు ఎటువంటి ఉత్తర్వులు లేకుండా తిరిగి విధుల్లోకి చేరడం తెనాలి పురపాలక సంఘంలో నూతన సంస్కృతికి తెరలేపినట్లైంది. పదవీ విరమణ చేసిన అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలు తనతో పనిచేసిన మరో పారిశుద్ధ్య కార్మికురాలి సహాయంతో గుంటూరులోని ఓ పాఠశాల నుండి ఓ సర్టిఫికెట్ తెచ్చుకుంది. సదరు సర్టిఫికెట్ ఆధారంగా తన పదవీ విరమణకు మరో రెండేళ్లు ఉందంటూ డివిజన్ స్థాయి అధికారిని కలిసి ఆయన సహకారంతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుని తనకు మరో రెండేళు పనిచేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే సదరు కార్మికురాలును విధుల్లోకి తీసుకోవాలని ఉన్నతాధికారి సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ తతంగం వెనుక పెద్ద మొత్తంలో అధికారులకు ముడుపులు అందాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఆప్కాస్ నమోదులో తప్పులు ఏమైనా జరిగి ఉంటే ఉద్యోగంలో ఉండగానే వాటిని సరిదిద్దుకోవాల్సి ఉంది. పదవీ విరమణ అయితే అవకాశం ఎలా ఉంటుందని కార్మికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అప్పటికే పదోన్నతిపై బదిలీ అయిన డివిజన్ స్థాయి అధికారి అనధికారికంగా హాజరు రిజిస్టర్ లో సదరు మహిళ పేరు నమోదు చేశారు. ఆ అధికారి పేరు నమోదు చేయడంతో ప్రజారోగ్య శాఖలో పనిచేస్తున్న ఓ మహిళా కంప్యూటర్ ఆపరేటర్ ఆ కార్మికురాలికి హాజరు వేయాల్సిందే అంటూ హుకుం జారీ చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు లేవని సిబ్బంది అడగడంతో మీ పని మీరు చేయండి ఇందులో పెద్ద స్థాయిలో ఉన్న అధికారుల పాత్ర ఉందని ఆ ఆపరేటర్ చెప్పినట్లు సమాచారం. దీంతో చేసేదేమీ లేక ఆమెకు హాజరు వేయడం మొదలుపెట్టారు. ఈ తతంగంలో కీలక పాత్ర పోషించిన డివిజన్ స్థాయి అధికారి పదోన్నతి పొంది మరో మున్సిపాలిటీకి బదిలీ అయినప్పటికీ తిరిగి తెనాలి పోస్టింగ్ తెచ్చుకున్నారు. తెనాలి పోస్టింగ్ తెచ్చుకున్న ఆయనకు గతంలో పనిచేసిన డివిజన్ కావాలంటూ పట్టుబట్టి మరీ ఆ డివిజన్ కే పోస్టింగ్ తెచ్చుకున్నారు. ఆయనకు తెనాలి పోస్టింగ్ కేటాయించకనే ఆ డివిజన్ బాధ్యతలు అప్పగించిన అధికారిని తప్పించడం ఆ డివిజన్ బాధ్యతలు చూడాలంటూ ఎటువంటి ఉత్తర్వులు లేకుండా బదిలీ అయిన అధికారికి అప్పగించారు. ఈ వ్యవహారంపై తోటి అధికారులు సైతం చేసేదేమీ లేక మిన్నకుండి పోయారు. ఈ వ్యవహారం వెనుక ఉన్నత స్థాయి అధికారికి భారీ మొత్తంలో చెల్లించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా పదవీ విరమణ పొంది తిరిగి విధుల్లో చేరిన కార్మికురాలిని ఆదర్శంగా తీసుకుని పదవీ విరమణ పొందిన కొంతమంది కార్మికులు తాముకూడా అదే బాటపట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చదువుకున్న సర్టిఫికెట్ తెచ్చుకుంటే తమకు అవకాశం రాకపోదన్న ఆశతో ఉన్నారు. సర్టిఫికెట్ కోసం మధ్యవర్తులను ఆశ్రయించి ముడుపులు ముట్టచెప్పేందుకు సమాయత్తం అయ్యారు. సదరు పారిశుధ్య కార్మికురాలిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. ఏ ప్రాతిపదికన తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నది ఉత్తర్వులు ఇవ్వకుండానే విధుల్లోకి తీసుకోవడం ఎలా సాధ్యమని వారు ప్రశ్నిస్తున్నారు. తిరిగి విధుల్లో చేరిన కార్మికురాలి ఆధార్ కార్డులో వయస్సు తగ్గించడం, పీఎఫ్ ఖాతా పునరుద్ధరించేందుకు గతంలో పురపాలన సంఘంలో సుదీర్ఘ కాలంగా పారిశుధ్య కాంట్రాక్టర్ గా పనిచేసిన ఓ వ్యక్తి వారి వద్ద కొంత నగదు తీసుకుని పని చక్కబెడుతున్నట్లు తెలుస్తోంది. అవుట్ సోర్సింగ్గ కార్మికులకు గత ప్రభుత్వం ఆప్కాస్ పేరుతో ఓ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసింది. ఈ ప్రాతిపదికననే సదరు కార్మికులకు పదవి విరమణ నోటీసులు జారీ చేసి ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా సత్కరించి ఆమెను ఇంటికి సాగనంపారు. తిరిగి పది రోజుల్లో ఆమె విధుల్లో చేరడంతో ప్రభుత్వ ఉద్యోగులు తమకు కూడా ఇటువంటి అవకాశం కల్పిస్తే మరికొంతకాలం ఉద్యోగం చేసి నాలుగు రాళ్లువెనకేసుకొవచ్చు అన్న ఆశలు రేకెత్తుతున్నాయి. ఈ వ్యవహారం వెనుక ప్రజారోగ్య శాఖ విభాగంలో చక్రం తిప్పే ఆపరేటర్ కు అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్న విమర్శలున్నాయి. పై అధికారులు ఆ ఆపరేటర్ కు పనిచెప్పేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఏదైనా పని చేయమని అడిగితే తమపై దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. పురపాలక సంఘ ఆరోగ్య విభాగంలో ముడుపులు ఇస్తే పే స్లిప్పులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పదవీ విరమణ పొందినా తిరిగి విధుల్లో తీసుకునే వింతపోకడలు సజావుగా సాగిపోతాయన్న చందంగా అధికారుల తీరు ఉందన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల తీరును బట్టి క్రింది స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. వీటిపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పురప్రజలు కోరుతున్నారు.

# మాచర్లలో సార్వత్రిక సమ్మె ర్యాలీలో భారీగా పాల్గొన్న కార్మికులు అభిమానులు




**మాచర్ల మేజర్ న్యూస్:** కార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మాచర్లలో నూరు శాతం విజయవంతమైంది. కార్యక్రమానికి భారీగా కార్మికులు అభిమానులు ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, సాయి కృష్ణ హోటల్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సిపిఐ ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు వి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కార్మిక శ్రమను దోచిపెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఎంతోమంది ఉద్యమ నాయకుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడంలో అర్థం లేదన్నారు. బడుగు బలహీన వర్గాలు, కార్మికుల సంక్షేమం కోసం చట్టాలను రూపొందించాల్సిన ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నా యన్నారు. కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్కోడ్స్ రద్దు చేయాలి. విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలి. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన పథకం, వీఓఏ, ఆర్పీ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అసంఘటిత రంగ కార్మికులకు పీఏఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్తో కూడిన సమగ్ర చట్టం చేయాలి. గిట్టుబాటు ధర, కౌలు రైతులకు గుర్తింపుకార్డులు, రుణాలివ్వాలి. ఉపాధిహామీ ద్వారా పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలి. 200 రోజులు పని కల్పించాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైమ్ స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మాచర్ల, దుర్గి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాలా శివయ్య, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, డి గాలయ్య, కొనపర్తి బ్రహ్మం, చిన్న రామయోగి, చిన్న యేసు, కందుకూరి కిరణ్, గురు లింగం, రమేష్, సురేష్, శ్రీను, లింగయ్య, కొండలు, సరళ కుమారి, నిర్మల, మంగ, మాణిక్యం, ఇమాంబి, పద్మ, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఎన్పీటీఈఎల్ ర్యాంకింగ్స్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి "ఏఏ గ్రేడ్"




**గుంటూరు మేజర్ న్యూస్:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన జాతీయస్థాయి స్వయం ఎన్పీటీఈఎల్ ర్యాంకింగ్స్లో ప్రతిష్ఠాత్మకమైన "ఏఏ గ్రేడ్" లభించిందని యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం ఎన్పీటీఈఎల్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో 29వ ర్యాంక్ సాధించి "ఏఏ గ్రేడ్"ను సొంతం చేసుకుందన్నారు. ఎన్పీటీఈఎల్ నిర్వహించిన వివిధ ఆన్లైన్ కోర్సులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొత్తం 4,881 కోర్సు సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. వీటిలో 145 గోల్డ్ సర్టిఫికెట్లు, 424 సిల్వర్ సర్టిఫికెట్లు, 2,136 ఎలైట్ సర్టిఫికెట్లు, 2,176 సాధారణ ఉత్తీర్ణత సర్టిఫికెట్లు ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా యూనివర్సిటీకి 61 ఎన్పీటీఈఎల్ స్టార్స్ సర్టిఫికెట్లు లభించడంతో పాటు, 106 మంది విద్యార్థులు టాపర్స్గా నిలిచారని వెల్లడించారు. 2025 సంవత్సరంలో ఎన్పీటీఈఎల్ జూలై నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన వివిధ కోర్సుల్లో విద్యార్థులు చూపిన ఉత్తమ ప్రతిభకు గానూ విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఈ ప్రతిష్ఠాత్మక "ఏఏ గ్రేడ్" దక్కిందన్నారు. "ఏఏ గ్రేడ్" సాధించడానికి కృషి చేసిన టీం సభ్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ తరగతులు ప్రారంభం

**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఈ కన్వెన్షన్ లో ఉచిత యోగ క్లాసులు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు క్లాసులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్నవారందరూ రావలసిందిగా కోరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరు వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ, యోగా గురువు మేడూరి ఉదయ్ భాస్కర్, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, జాయింట్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం, గుమ్మడి ప్రసాద్, మల్లాది అర్జున, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలకు రూరల్ బ్యాంకింగ్పైన అవగాహన



**మంగళగిరి, మేజర్ న్యూస్:** వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ ఆక్టివిటీస్ (సి.ఈ.ఏ), కామర్స్ విభాగం సంయుక్తంగా గురువారం ఆత్మకూరులో రూరల్ బ్యాంకింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యతను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బ్యాంక్ ఖాతాల అవసరం, జనధన్ యోజన, డిజిటల్ లావాదేవీలు, యూపీఐ వినియోగం, రుణ సదుపాయాలు, రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఆన్లైన్ మోసాల నుండి ఎలా రక్షించుకోవాలి, ఏటీఎం వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ప్రదర్శనల ద్వారా వివరించారు. ప్రజలు అడిగిన సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చి, ఆర్థిక సాక్షరతపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెరిగిందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సామాజిక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని సి.ఈ.ఏ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఇ.ఎ ఫ్యాకల్టీ ఇన్చార్జి డాక్టర్. సుబ్రమణ్యం, సి.ఇ.ఎ ప్రొఫెసర్ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి, సి.ఇ.ఎ కోఆర్డినేటర్ డా. ఎస్. వెంకటేశ్వర్లు, సీ.ఈ.ఏ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ యొక్కకార్యక్రమాలు నిర్వహించినందుకు గాను వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్,డాక్టర్ కె. రాజశేఖర రావు,రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థుల విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కే. ఆర్.ఎస్. ప్రసాద్, విద్యార్థుల విభాగం అడ్వైజర్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.



## గత స్మృతుల ఆత్మీయ కలయికలో సూపర్ సీనియర్ సిటిజెన్లు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో 1973 - 76 సంవత్సరంలో తెనాలి వి ఎస్ ఆర్ కళాశాల లో తెలుగు మీడియం చదువుకున్న బికాం డిగ్రీ సి సెక్షన్ విద్యార్థులు స్థానిక గౌతమ్ హోటల్లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ ఆత్మీయ కలయికలో ఒకరినొకరు ఆలింగనం చేసుకుని గడచిన విశేషాలు వారి వారి కుటుంబాల నేపథ్యాన్ని ఒకరికొకరు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తెనాలిలో ఇలాంటి అరుదైన ఘటన జరగడం తెనాలి చరిత్రలో ఒకే కళాశాలలో చదువుకున్న వారు ఇలాంటి కార్యక్రమం నిర్వహించుకోవడం ఇదే ప్రథమం. తెనాలికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎస్ ఎస్ జహీర్, రిటైర్ తహసీల్దార్ మస్తానయ్య నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కూనాల బాప్లాల్, పోపూరు రామ్మోహన్, సిహెచ్ అశోక్ కుమార్, కామినేని రమేష్ బాబు, డి. రాధాకృష్ణమూర్తి, టి సురేంద్రబాబు, కేడీవి సుబ్బారావు, ఎస్. తిమ్మనాయుడు, మక్కపాటి వెంకటేశ్వరరావు, నన్నపనేని శంకర్, జెపి ప్రసాద్, బి రత్నాకర్ రావు, సిహెచ్ ఎస్ఎస్ ముఖర్జీ, పాల్గొన్నారు. తొలుత కాలం చెల్లిన ఎనిమిది మంది స్నేహితులకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కొన్ని నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.



## మార్చి 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి న్యాయస్థాన ప్రాంగణంలో పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయవాదులతో గురువా రం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14 న జరిగనున్న జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు. కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పుని లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డుకు అప్పీల్ లేదని స్పష్టం చేశారు. లోక్ అదాలత్ లో కేసు రాజీ చేసుకుంటే ఇరుపార్టీలు గెలిచినట్లేనని కక్షిదారులకు తెలియజేయాలని కోరారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు సెలవు దినములు మినహా మిగిలిన దినముల్లో ఫ్రీ సిట్టింగ్ బెంచ్ లు ఏర్పాటు చేశామని ఆ బెంచ్ ల ముందు కేసులను పరిష్కరించుకో వచ్చునని తెలిపారు. సమయం, డబ్బు వృధా చేసుకోకుండా కేసులను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. సమావేశంలో న్యాయమూర్తులు ఎం ఇందిరా ప్రియదర్శిని, ఎం శ్రీధర్, ఏకా పవన్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, కార్యదర్శి హరిదాసు గౌరి శంకర్, లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు మహబూబ్, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## 21న జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 21వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన సమావేశం ప్రారంభం అవుతుందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అందుబాటులో పేద ప్రజలకు వైద్యం. జర్నలిస్ట్ కుటుంబాలకు ఉచిత మెడికల్ కార్డు



**తాడికొండ మేజర్ న్యూస్:** పేద ప్రజలకు సేవ చేస్తే అది ఆ నారాయణునికి సేవ చేసినట్లుగా భావిస్తూ పనిచేస్తూ ఉంటాడు డాక్టర్ రమేష్ యనమల. గోరంట్లలో ఉంటూ ప్రభుత్వ సర్వీస్ చేస్తూ పేద ప్రజలకు నేను ఉన్నాను అని ఒక అభయ హస్తం ఇస్తూ, ఇప్పటివరకు 200 పైన ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఆ క్యాంపులలో కార్పొరేట్ వైద్యానికి ధీటుగా మెడికల్ ల్యాబ్ టెస్టులు, ఎక్రేస్, ఈసీజీ, వంటివి పేదలకు ఉచితంగా ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 32 మంది పేద పిల్లలను దత్తత తీసుకొని వారికి విద్యతో పాటు అన్ని తానే ఉన్నాడు. అదేవిధంగా ప్రతి నెల అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, తనకు చేతనైన సహాయం చేస్తూ ఉంటారు. ప్రతి నెల సుమారు వందమంది వృద్ధులకు ఉచిత మెడిసిన్ అందజేస్తూ ఉంటాడు. వెనుకబడిన తరగతుల మహిళలకు ఆడపిల్లలకు ఉచిత న్యాప్కిన్స్ ఒక సేవగా అందజేస్తూ ఉంటాడు. తను నలుగురికి ఉపయోగపడటానికి ఈ డాక్టర్ వృత్తిని ఇష్టంగా చేస్తున్నానని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా సర్వీస్ చేస్తున్న జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఉచిత హెల్త్ కార్డులను అందజేస్తామని, ఈ కార్డు ద్వారా ప్రతి ఒక్క జర్నలిస్టు ఆర్ డాక్టర్ హాస్పిటల్ నందు అన్ని ఉచితంగా అందజేస్తామని ఆయన తెలియజేశారు.

## డాక్టర్ అన్నే సేవలు మరువరానివి



**మంగళగిరి,మేజర్ న్యూస్:** నగరంలోని హాస్పటల్ రోడ్డులో బుధవారం కన్నుమూసిన ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ అన్నే సూర్యజీరావు పార్థివదేహాన్ని గురువారం కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, మాజీ సర్పంచ్ చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు అన్నే నందకిషోర్, వివిధ రంగాల ప్రముఖులు తదితరులు సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు డాక్టర్ సూర్యజీరావు నాలుగు దశాబ్దాలు పాటు వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలు మరువరానివని వారు కొనియాడారు.

## పెదవడ్లపూడిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో మందడం హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి హాస్పటల్ సౌజన్యంతో సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ పాతూరి సుధారాణి ప్రారంభించారు. శిబిరంలో రోగులకు అమెరికా కంప్యూటర్ ద్వారా అన్ని రకాలైన కంటి పరీక్షలు నిర్వహించారు. హాస్పటల్ అధినేత డాక్టర్ షేక్ రహీం భాషా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కంటి చుక్కల మందులు పంపిణీ చేశారు. అనంతరం సుధారాణి మాట్లాడారు. 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 40 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. హాస్పటల్లో అర్హులైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. సాయి చారిటబుల్ ట్రస్ట్ విద్య, వైద్యంకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ సేవా కార్యక్రమాలలో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం నిర్వాహకులు పాతూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అన్నే శరత్, గడ్డిపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పిట్స్ కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి పాలిటెక్నికల్ విద్యార్థులకు క్రీడా పోటీలను ప్రారంభించారు. కళాశాల చైర్మన్ చందు రామారావు, కార్యదర్శి చందు విజయలక్ష్మి ,వైస్ చైర్మన్ చందు రోహిత్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని 10 జిల్లాల నుండి క్రీడాకారులు హాజరైనారు .పోటీల్లో 40 బృందాలు పాల్గొననున్నారు .పోటీలను గుంటూరు ప్రభుత్వ పాలిటెక్నికల్ మైనార్టీ స్ ప్రిన్సిపల్ పి రాజశేఖర్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు .రెండు రోజులపాటు జరుగనున్న క్రీడల్లో వాలీబాల్, కబాడీ కోకో క్రీడలు జరుగునున్నాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 10,000 వేలు రెండో బహుమతిగా 5,000.వేలు మూడో బహుమతిగా 3,000వేల రూపాయలు అందుకోనున్నారు. క్రీడలలో పాల్గొనేందుకు హాజరైన బృందాలను కళాశాల చైర్మన్ కార్యదర్శిలు. పరిచయం చేసుకున్నారు . కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ లక్ష్మీనారాయణ ,డాక్టర్ ఎన్ సుజాత ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నదాసు శ్రీకాంత్ బాబు ,డిప్లమో ప్రిన్సిపాల్ బి జీవన్ కుమార్ ,బి విజయ్ కుమార్ , పిడి బి సాయిబాబు ,గోపికృష్ణ, శశిధర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ,పాల్గొన్నారు.




## కార్మిక హక్కులను కాల రాస్తే సహించేది లేదంటున్న కార్మిక వర్గాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్.:** పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాల రాస్తే సహించే ది లేదని, వ్యవసాయ రంగానికి హాని చేసేందుకు తీసుకువచ్చే విధానాల చట్టాల కు వ్యతిరేకమంటూ దుగ్గిరాల గ్రామంలో కార్మిక వర్గాలు కదం తొక్కాయి .నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అంగన్వాడి ,ఆశ వర్కర్లు ,గ్రామపంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా దుగ్గిరాల గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్ కంపెనీ దగ్గర నుండి జెండా చెట్టు, స్టేట్ బ్యాంకు ,శివాలయం సెంటర్,పోలీస్ స్టేషన్ మీదుగా మండల కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు యోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు గౌరవ అధ్యక్షులు జెట్టి బాలరాజు , స్టాలిన్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల గా కేంద్ర ప్రభుత్వం మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ందుకు అమలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని ఆందోళన చెందారు .అంగన్వాడీ ఆశా వర్కర్లు పని ఒత్తడం ఎదుర్కొని తమ వీధులు నిర్వహిస్తున్నారని, ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని కనీస వేతనం అమలు చేయకపోగా సర్వేలు. రూపంలో పెనుబారం మోపుతున్నారని అన్నారు .పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదని ,ప్రభుత్వాలు గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ప్రకటించిన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు పెరిగి పేద ప్రజల నడ్డి విరుస్తున్నప్పటికీ ప్రభుత్వాలు జీతాలు పెంచడం లేదని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు ,ఏ నాగిరెడ్డి ,చిరంజీవి ,ఝాన్సీ ,విమల ,వెంకటేశ్వరమ్మ ,రోజా తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ ఏఐ సమ్మిట్ లో ఆర్.వి.ఆర్ విద్యార్థినులకు అవకాశం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఢిల్లీలో ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించబడనున్న ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్ లో పాల్గొనేందుకు తమ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థినులు పఠాన్. రాఫియా, ధూళిపాళ్ల నేహా లకు అధికారిక ఆమోద పత్రాలు అందుకోవడం అభినందనీయమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సదస్సులో పాల్గొనడం ద్వారా ఆధునిక ఏఐ రంగంలోని తాజా అభివృద్ధులను తెలుసుకోవడంతో పాటు, జాతీయ-అంతర్జాతీయ నిపుణులతో మమేకమయ్యే అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకోవడం కళాశాలకే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు వెళ్లనున్న విద్యార్థినులను గురువారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ సమ్మిట్‌లో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీతో పాటు పలు దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతర్జాతీయ ఐటీ రంగ దిగ్గజాలు బిల్ గేట్స్, బ్రాడ్ స్మిత్, సుందర్ పిచాయ్, టోనీ బ్లెయిర్, ముకేశ్ అంబానీ, అలెగ్జాండర్ వాంగ్, క్రిస్టియానో అమోన్ తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై చర్చలు, వర్క్‌షాప్‌లు, సైన్స్ ఎక్స్‌పో, ప్యానెల్ డిస్కషన్లు నిర్వహించబడనున్నాయి. భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి దిశానిర్దేశం చేసే ఏఐ రంగంలో తమ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ వేదికపై అడుగుపెట్టడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ&కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ఆర్థిక సహాయం సహా అన్ని విధాల సహకారం అందించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, సి.ఎస్.డి విభాగాధిపతి డా.ఎమ్.వి.పి. చంద్రశేఖర రావు, కళాశాల సి.ఎస్.బి.ఎస్ విభాగాధిపతి డా.ఏ. శ్రీనగేష్, తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరి శిలా శాసనాల డిజిటలైజేషన్‌కు శ్రీకారం



మంగళగిరి, మేజర్ న్యూస్: భారతీయ చారిత్రక వారసత్వాన్ని భద్రపరచే దిశగా భారత్ శ్రీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చెన్నై పురావాస్తు,పురాతత్వ శాఖ (ఏఎస్ఐ)శాసన విభాగం బృందం శిలాశాసనాల డిజిటలైజేషన్ కార్యక్రమానికి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీకారం చుట్టారు. శుక్రవారం మంగళగిరి దేవస్థానం లో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా చెన్నై ఎపీ గ్రాఫి సూపరిండెంట్ డాక్టర్ ఎం ఏసుబాబు బృందం శ్రీకృష్ణదేవరాయల హయాం నుంచి 18 శతాబ్దం వరకు శిలా శాసనాలను సాంకేతికత విధానంతో పరిశీలన జరిపి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా చెన్నై ఎపీ గ్రాఫి సూపరిండెంట్ డాక్టర్ ఎం ఏసుబాబు మాట్లాడుతూ... విజయవాడ కనకదుర్గ ఆలయం వద్ద పక్కన అక్కన్న, మాదన్న గృహాల వద్ద శిలా శాసనాలు, పాత శివాలయం వద్ద శాసనాలను అధ్యయనం చేయటం జరిగిందన్నారు. పురాతన దేవాలయాలు, శిలా నిర్మాణాలు, కోటలు, ఇతర చారిత్రక కట్టడాలపై చెక్కబడిన శాసనాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ రూపంలో భద్రపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. శిలా శాసనాల లిపి ఆధారంగా స్థానిక భాషలలో అనువదించి చేయటం జరుగుతుందన్నారు. చెదిరిపోతున్న అక్షరాలను స్పష్టంగా గుర్తించి డేటాబేస్‌లో నమోదు చేయడం తద్వారా భవిష్యత్ తరాలకు ఈ శాసనాలు శాశ్వతంగా అందుబాటులో ఉంటాయని అన్నారు. మంగళగిరి పరిధిలోని చారిత్రిక ఆధారాలు, శిలాశాసనాలను అధ్యయనం చేసి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అధికారులకు త్వరలో నివేదిక అందజేయడం జరుగుతుందని ఏసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్ కుమార్, ఫ్రీలాన్స్ ఆర్కియాలజిస్ట్ కోట రామ్ గంగాధర్, చెన్నై పురాతత్వ శాఖ ఏపీగ్రాఫి స్టాంపేజ్ మెకానిక్ ఎస్ అలిగేషన్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 14న ఎస్ఆర్ఎం వర్సిటీ స్నాతకోత్సవం

-ముఖ్య అతిథిగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్
-డీఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ కు గౌరవ డాక్టరేట్



మంగళగిరి, మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ ఎం యూనివర్సిటీ ప్రత్యేక స్నాతకోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 14న శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వర్సిటీ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేసింది. కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేగ్వాల్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. స్నాతకోత్సవానికి గౌరవ అతిథిగా డీఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్వీ కామత్ విచ్చేయమన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం డీఆర్ డీవో చైర్మన్ డాక్టర్ కామత్ కు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయనుంది. కార్యక్రమంలో భాగంగా ఏడుగురు రీసెర్చ్ స్కాలర్లకు పీహెచ్ డిగ్రీలు ప్రధానం చేయనున్నారు. ఈ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని సీఎల్ లహరి, అంచా వినోద్ కుమార్, అలా సురేశ్, మహ్మద్ సాయిద్(మేనేజ్మెంట్), ఎం. భార్గవి, అసఫ్ ఇక్బాల్, మరియు యలమంచిలి నందిని (సీఎస్ఈ)లకు పీహెచ్ డీ డిగ్రీలు ప్రధానం చేయనున్నారు. యూనివర్సిటీ ఉప కులపతి సతీష్ కుమార్ యూనివర్సిటీ ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటించనున్నారు. ఈ ప్రత్యేక స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీ ఆర్ పారి వేందర్, ప్రొ ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్, ఉప కులపతి ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్లు పాల్గొంటున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్న కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.



# లేబర్ కోడ్ ల పేరుతో కార్మికులకు సంకెళ్లు వేయవద్దు

- ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య
- ఉండవల్లిలో సిఐటియు రాజధాని కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల భారీ ర్యాలీ




మంగళగిరి, మేజర్ న్యూస్: చైతన్యం గల కార్మికులకు పాలకులు లేబర్ కోడ్ ల పేరుతో సంకెళ్లు వేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య ఉన్నారు. లేబర్ కోడ్ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉండవల్లి సెంటర్లో గురువారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కార్మికులు వారి హక్కులని అడక్కుండా ఉండేందుకే లేబర్ కోడ్ లు తెచ్చారని విమర్శించారు.తొలగించిన కార్మికుల పాత చట్టాలన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను ఉపసంహరించుకొని, కార్మికుల పాత చట్టాలన్నీ పునరుద్ధరించేదాకా పోరాటం ఆపేది లేదన్నారు.రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా చేశారన్నారు.విదేశీ విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పడం దుర్మార్గమన్నారు. కార్మికులు, రైతులు, కౌలు రైతులు పేదలందరూ ఐక్యమై కార్మిక, రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలన్నారు. సిఐటియు గుంటూరు జిల్లా నాయకులు ఎం రవి మాట్లాడుతూ... కార్పొరేట్లకు వత్తాసుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులు, నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబించిన గత ప్రభుత్వాలు బ్రతికి బట్టకట్టి నచరిత్ర లేదని అదే గతి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాజధాని ప్రాంతం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏ శాంతకుమారి ,తోకల బాబు మున్సిపల్ యూనియన్ నాయకులు రాచూరి వేణు, ఆవుల నారాయణ, ఎం స్వర్ణకుమారి, తోకల ఆదిలక్ష్మి, ఓ రామారావు, ఎన్ దివ్య, ఎం పార్వతి, కే నాగమణి, ఎడ్లూరి రజిని, పి వెంకటేశ్వరరావు, కోటి రెడ్డి, గురవయ్య, ప్రజా సంఘాల నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, సంకూరు ఇమ్మానియేల్ రాజు, సిహెచ్ సుందర్రావు, ఆర్ వి రాఘవయ్య, కే రామకృష్ణ, సైకం వెంకటనారాయణ, ఎస్.కె ఎర్ర పేరు, కంచర్ల శేషయ్య, తిరుమలేష్, కోటేశ్వరరావు ,ఎస్ కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మాస్టర్ అథ్లెటిక్స్ బ్రిక్స్ వాక్ లో రెండో స్థానం సాధించిన డి.రామకృష్ణ

రామకృష్ణను ఘనంగా సత్కరించి అభినందించిన (వకీల్ సాబ్) బి. బాబురావు

మాచర్ల మేజర్ న్యూస్: జనవరి 29వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో బ్రిస్క్ వాక్ లో జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిన పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామానికి చెందిన యువకుడు దుబ్బల రామకృష్ణ ని మాచర్ల పట్టణ జనసేన నేత, (వకీల్ సాబ్) బత్తుల బాబూరావు, మాచర్ల పట్టణం లోని తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ బ్రిస్క్ వాక్ లో భారతదేశ స్థాయిలో రెండవ స్థానంలో విజయం సాధించిన రామకృష్ణ ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 8న పంజాబ్ లో జరిగే 42 కిలో మీటర్ల మారథాన్ రేసులో కూడా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో సింగపూర్లో జరగనున్న డిస్క్ వాక్ పోటీలో కూడా పాల్గొని భారతదేశం యొక్క ప్రతిష్టను పెంపొందించే విధంగా ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత పోకూరి కాశీపతి, జనసేన కార్యకర్తలు బత్తుల శివ, బత్తుల హనుమంతరావు, కొమ్ము రాజు, రాము మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వాది హరిబాబు మృతి

మంగళగిరి,మేజర్ న్యూస్: కాంగ్రెస్ వాది.. రాధా రంగా మిత్ర మండలి సభ్యులు, ఉండవల్లి గ్రామ కాపు పెద్ద ఉప్పు హరిబాబు గురువారం మృతి చెందారు. హరిబాబు హఠాత్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ తీవ్ర సంతాపం తెలియజేశారు. ఉండవల్లి సెంటర్లోని ఉప్పు హరిబాబు స్వగృహంలో ఆయన మృతదేహానికి చందు జనార్దన్, జనసేన నేత జొన్న రాజేష్ పూలదండలు వేసి నివాళులు అర్పించారు.అంతిమ సంస్కారం కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చెవ్వాకుల కోటేష్ బాబు, అంబటి తిరుపతిరావు, సింగంశెట్టి వెంకటేశ్వరరావు, జొన్న రామలింగేశ్వరరావు, గాదె నాగభూషణం,తెలుగుదేశం నేతలు, గ్రామపెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.

## చెత్త తరలింపులో సమస్యలు లేకుండా చూడాలి



తెనాలి, మేజర్ న్యూస్ : పురపాలక సంఘ వాహనశాలలో పురపాలక సంఘం లో పనిచేసే డ్రైవర్ లతో కమీషనర్ అప్పలనాయుడు సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తునందున అప్రమత్తంగా ఉండి చెత్త తరలింపు లో సమస్యలు తలెత్తకుండా చూడాలని డ్రైవర్లకు సూచించారు. కార్మికుల సమ్మె దృష్టి లో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబుకు సూచించారు. డ్రైవర్లు విధులు పట్ల అలసత్వం వహించవద్దని సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ టీవీఎస్ ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ వారధి వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ సిబ్బంది కి సూచించారు. పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెనుమూలి గ్రామంలో పొలంబడి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ :దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలి గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యక్రమంలో లాంఫామ్ ప్రధాన శాస్త్రవేత్త ఎస్ గోపాల్ స్వామి పాల్గొని మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులకు విత్తన మోతాదు ,ఎరువుల యాజమాన్యం ,కీటక నాశనల ఉపయోగం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు .గుంటూరు జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ ఏ మనోజ్ మాట్లాడుతూ జింక్ మరియు ఇనుము దాతులోపాల సవరణ గురించి వివరించారు. పెసర పంటను పరిశీలించి ఆశించే పురుగులు నివారణ చర్యలు గురించి తెలియజేశారు.. తెనాలి సబ్ డివిజన్ ఏడిఏ ఆర్ విజయ్ బాబు మాట్లాడుతూ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తెలియజేస్తూ రైతులకు ఈ భూ ఆధార్ తప్పనిసరి అని భూ ఆధార్ పై అవగాహన కల్పించారు .కార్యక్రమంలో విస్తరణ అధికారి ప్రజ్ఞాన్ బాబు , వి ఏ ఏ నాగ భార్గవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.సి.యం పాఠశాలలో వార్షిక తనిఖీ



పెదకూరపాడు మేజర్ న్యూస్ : ఎయిడెడ్ పాటిబండ్ల పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు ఏకుల ప్రసాద్ రావు, సత్యనారాయణ వార్షిక తనిఖీ గురువారం నిర్వహించారు.పాఠశాలలోని అన్ని రిజిస్టర్,రికార్డ్స్ మరియు విద్యార్థుల విద్యాస్థాయి,75 రోజుల జి ఎఫ్ ఎల్ ఎన్ యాక్షన్ ప్లాన్, ఎస్ ఆర్ కె వి ఎం ఎక్విటెన్స్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వాటి అన్ని రికార్డ్స్,అసెస్మెంట్ బుక్లెట్స్ అడ్మిషన్స్,యు డైస్ ప్లస్ ఆన్లైన్ రోల్,విద్యార్థుల ప్రగతి, అన్ని రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ విజయ రాణి ఉపాధ్యాయురాలు కేశవ కుమారి,మేరీ పౌలిన్ జత్రుత క్లస్టర్ రిసోర్స్ టీచర్స్ జి.జ్యోతి,శివ,ఆఫీసు సిబ్బంది ఎన్.జయప్రకాశ్,ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి 1,01116 రూల విరాళం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం గురువారం నరసరావుపేట వాస్తవ్యులు కొలిశెట్టి శివశంకర్ ధర్మపత్ని వినోద కుమార్తె శ్రీమయి కుమారుడు ఈశ్వర్ 1,01116/- రూల నగదుని ఆలయ కార్యనిర్వహణా ధికారిని నల్లబోతు మాధవి కి అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి తమ వంతు సహకారం అందించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నకు ఊరగాయ పచ్చళ్ళు




**మంగళగిరి, మేజర్ న్యూస్:** శ్రీశైలం మల్లికార్జునస్వామి వారి దేవస్థానంలోని అన్నదాన కేంద్రంకు మహాశివరాత్రి సందర్భంగా మంగళగిరకి చెందిన విజయ పికిల్స్ ఆధ్వర్యంలో గురువారం ఆరు రకాల ఊరగాయ పచ్చళ్ళు, కారం పొడి అందజేశారు. పికిల్స్ అధినేత కాటూరి రాము దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావుకు ఊరగాయ పచ్చళ్ళు, కారంపొడి అందజేశారు. మూడు టన్నుల ఐదు వందల కిలోల ఊరగాయ పచ్చళ్ళు, 240 కిలోల కారంపొడి అందజేశారు. అనంతరం పికిల్స్ యజమాని రాము ను ఈవో శ్రీనివాసరావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.



## వైభవంగా శ్రీ అభయ ఆంజనేయస్వామి తిరునాళ్ల



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక వినుకొండ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి 28వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్ కిషోర్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత స్నపన, సహస్ర తమలార్చన వంటి విశేష పూజలు జరిగాయి. అనంతరం స్వామి వారి నగరోత్సవం జరిగింది. తిరుణాల సంద ర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రికి ఆలయ ఆవరణలో భజనలు, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలను వ్యవస్థాపక ధర్మకర్తలు పబ్బతి వెంకట శ్రీరాములు కుమారులు పర్యవేక్షించారు.

## పల్నాడులో ఇంటర్ పరీక్షలకు 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.నీలావతి దేవి తెలిపారు. పరీక్షలు ప్రశాం తంగా, పారదర్శకం గా నిర్వహించేందు కు అన్ని కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. మొత్తం 814 మంది ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణ కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

- నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి: వక్తల డిమాండ్.
- సమ్మె ప్రదర్శనలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు.

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు, వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను పునరుద్ధరించాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గురువారం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన స్థానిక మార్కెట్ యార్డ్ నుండి బయలుదేరి తాలూకా సెంటర్, గడియార స్తంభం సెంటర్ మీదుగా తిరిగి తాలూకా సెంటర్ కు చేరుకుంది. ఈ ప్రదర్శనలో సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాలూకా సెంటర్లో జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని మోడీ అధికారం చేపట్టిన నాటినుండి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను,దేశ



సార్వభౌమాధికారం అధికారం దెబ్బతీన్నారని అన్నారు. అమెరికాతో మోడీ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన ఈ సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మిక,కర్షకులలో వచ్చిన తీవ్రమైనటువంటి వ్యతిరేకితను మోడీ ఇప్పటికైనా గుర్తించి కళ్ళు తెరవాలని అన్నారు. ఇప్పటికైనా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజా అగ్రహాన్ని మోడీ ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శివ నాగరాణి, సిఐటియు మండల కార్యదర్శి పి మహేష్, ఏపీ జేఏసీ తాలూకా చైర్మన్ పి మణిరావు, కార్యదర్శి జి అంబేద్కర్,ఆటో డ్రైవర్లు, కార్మికుల పాల్గొన్నారు.

## కోటప్పకొండ తిరునాళ్ళ ఏర్పాట్లలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కోటప్పకొండ తిరునాళ్ళ ఏర్పాట్లలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిదని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. నేడు ఏకాదశి పర్వదినం అయినప్పటికీ ఇంతవరకు శంభు లింగం చెరువుకు నీళ్లు పెట్టే కార్యక్రమం చేయలేదని, అడిగితే మరమ్మ త్తులు పూర్తి కాలేదని సమాధానం చెబుతున్నారని, ఈ చెరువు ద్వారానే అన్ని అన్నదాన సత్రాలకు నీళ్లు చేరతాయని ఇంతవరకు ఈ శంభు లింగం చెరువు ను ఎన్ఎస్పి అధికారులు నీటితో నింపిన పాపాన పోలేదని తీవ్రంగా విమర్శిం చారు. చిలకలూరిపేట మరియు నరసరావుపేట నుంచి కోటప్పకొండకు ఉన్న లింకు రోడ్లను ఎక్కడ బాగు చేయలేదని, అదేమిటని అడిగితే లింకు రోడ్లతో పనిలేదని చెప్తున్నారని, ప్రభల తాకిడితో ట్రాఫిక్ స్తంభించిపోతే ఈ లింకు రోడ్ల ద్వారానే ట్రాఫిక్ క్లియర్ అవుతుందని ఈ విషయాన్ని అధికారులు ఎందుకు విస్మరిస్తున్నా రని ప్రశ్నించారు. ఈటి రోడ్డు నుంచి క్రషర్ మిల్లు మీదుగా కోట కోటప్పకొండకు చేరుకునే లింకు రోడ్డు తక్షణమే బాగు చేయాలి. కోటప్పకొండ వెళ్లే ఘాట్ రోడ్డు మార్గం సైతం ఎటు వంటి మరమ్మతులకు నోచుకోలేదని, ఇంతవరకు లెవెలింగ్ పనులు పూర్తి చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయినా జెడ్పీ ద్వారా 40 నుంచి 50 లక్షల రూపాయల నిధులు తీసు కొచ్చి ఈ రోడ్లన్నీ బాగు చేసే వాళ్ళమని తెలియజేశారు. కొండపైన పూల మొక్కలన్ని ఎండిపోయాయని, జింకలు బక్క చిక్కుపోయా యని ఫారెస్ట్ అధికారులు సంవత్సరానికి 60 లక్షల ఆదాయం ఉన్నప్పటికిని మొక్కలకు నీళ్లు సక్రమంగా అందించే కార్యక్రమం చేయడం లేదని విమర్శించారు. ఆర్టీసీ అధికారులకు బస్సుల ద్వారా వచ్చే ప్రయాణికుల్ని ఎక్కడ దించాలి ,ఎక్కడ ఎక్కించు కోవాలనే దానిమీద ఇంతవరకు క్లారిటీ లేకపోవడం శోచనీయమ న్నారు. బోటింగ్ చెరువులో ఇంతవరకు నీళ్లు నింపలేదని చెరువు అంతా ఫంగస్ మాయమై ఉందని దాన్ని ఇంతవరకు శుభ్రం చేసే కార్య క్రమం చేయలేదని, కోటప్పకొండ ఏర్పాట్లలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతిరోజు నాలుగున్నర గంటలకు ఒక బ్యాచ్ తో వచ్చి ఊడ్చిపోవడం తప్ప ఇక్కడ తిరుణాల ఏర్పాట్ల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. తక్షణమే నరసరావుపేట శాసనసభ్యులు తిరునాళ్ల ఏర్పాట్లను సమీక్షిం చాలని స్థానిక ఎమ్మెల్యేకు హితవు పలికారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా వచ్చిన విఐపి పాసుల సాంప్రదా యాన్ని నిలిపి ఆన్లైన్ ఏర్పాటు చేశారు. వీఐపీ పాసులలో దొంగ పాసులు ప్రింట్ అయి వస్తున్నా యని నెపంతో ఆపేయటం సరి కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే తిరుణాలలో చీపుర్లు పట్టుకొని ఊడ్చే కార్యక్ర మమే కాకుండా, తిరునాళ్ల ఏర్పాట్లపై కూడా శ్రద్ధ పెట్టి అధికారులతో పనులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## మంగళగిరి -తాడేపల్లి నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

-నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కీలకం
-నగర కమిషనర్ అలీం బాషా



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, కమిషనర్ అలీం బాషా పేర్కొన్నారు. నగరంలోని ఎంటిఎంసి కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం స్వచ్ఛత కార్యక్రమాలపై ఆయన విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో స్వచ్ఛతను మరింత బలోపేతం చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా క్లాప్ ఆటోల వినియోగం, వనరుల వారీగా చెత్త వేరు చేయడం, నూరు శాతం ఇంటింటా చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం, డ్రైనేజీ క్లీనింగ్ పనుల పురోగతి వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ.... మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటి నుంచి తడి,పొడి చెత్తను గృహ యజమానులు తప్పనిసరిగా వేరు చేసి సిబ్బందికి




అందించాలన్నారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. క్లాప్ ఆటోలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలని, ప్రతి వీధిలో సమయపాలనతో చెత్త సేకరణ జరగాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా చెత్త నిల్వలు ఏర్పడితే వెంటనే తొలగించాలని, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఐఈ సీ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన మరింత పెంచాలన్నారు. పాఠశాలలు, కాలనీలు, మార్కెట్లు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల శుభ్రత పనులు వర్షాకాలానికి ముందే పూర్తి పూర్తిచేయాలని, మరీ ముఖ్యంగా గ్రామాల్లో నీటి నిలువలు, దోమల పెరుగుదల నివారించే విధంగా చర్యలు చేపట్టి స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, సెక్రటరీ శ్రీనివాసరావు, వావ్ ప్రోగ్రాం మేనేజర్ సుధ, పారిశు ద్ధ్య కార్యదర్శులు, స్వచ్ఛ అంబాసిడర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథం పెంచాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై ప్రజల సానుకూల దృక్పథం పెరగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రజల సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో అమలు పక్కాగా ఉండాలని, అందుకు తగిన పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచి పర్యవేక్షణ చేయడం వలన పరిస్థితుల్లో మార్పులు వస్తాయని స్పష్టం చేశారు. ఎక్కడ ఇబ్బందులు ఉన్నాయో గుర్తించాలని, వాటిని పరిష్కరించుకుంటూ పథకాలు, కార్యక్రమాలు, సేవలు చక్కగా అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు మంచి సేవలు అందించడం ద్వారా ఉద్యోగ నిర్వహణలో సంతృప్తి లభిస్తుందని ప్రతి ఉద్యోగి గుర్తించాలని ఉద్బోధించారు. ప్రజలకు మంచి సేవలు అందించడం బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిగ్రీ కళాశాలలలో అందుబాటులో ఉన్న కోర్సులు, వాటి వలన ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పట్ల విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు త్వరలో పరీక్షలు రాయనున్నారని, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో ముఖాముఖి మాట్లాడి ఎక్కువ మంది విద్యార్థులు చేరుటకు కృషి చేయాలని ఆదేశించారు. మంచి ఫలితాలు తీసుకురావడం వలన భవిష్యత్తులో ఎక్కువ మంది చేరుటకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. పౌర సరఫరాల శాఖ సరఫరా చేస్తున్న సరుకులు ప్రజలకు సకాలంలో అందడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ప్రజలకు రేషన్ అందటం వలన సానుకూల దృక్పథం ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి నెల 26 నుండి 30వ తేదీ వరకు వృద్ధులకు, దివ్యాంగులకు విధిగా ఇంటి వద్ద రేషన్ అందించడం వలన సానుకూల దృక్పథం పెరుగుతుందని అన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులను చైతన్య పరచాలని, వారికి చెల్లించే బిల్లుల చెల్లింపు వివరాలు తెలియజేయాలన్నారు. తద్వారా త్వరగా గృహ నిర్మాణ ప్రక్రియ పూర్తి కాగలదని ప్రజల సానుకూల దృక్పథం పెరగగలదని పేర్కొన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండటంతో పాటు, సిబ్బంది అందుబాటులో ఉండి, కాల్ అందిన వెంటనే సమస్య పరిష్కారం చేయడం వలన విద్యుత్ విభాగంలో సానుకూల దృక్పథం పెరగ గలదని సూచించారు.

డిగ్రీ కళాశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కళావతి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, సి.పి.డి.సి.ఎల్ ఎస్.ఇ రమేష్, గనుల శాఖ ఉప సంచాలకులు ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై కార్మికులకు అవగాహన సదస్సు బ్రాడీపేటలోని గురువయ్య హైస్కూల్ సెమినార్ హాల్ లో జరిగింది. ముఖ్య వక్తగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చైల్డ్ లేబర్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన మొదటినుంచి కార్మికులకు ఎంతో భద్రత కల్పించాలని 11 సంవత్సరాలు నుంచి తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు సరిగా లేకపోవడం వల్ల ఆసుపత్రుల పాలు అవుతున్నారన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో డెలివరీ చేసే కార్మికులకు కూడా జీవిత భద్రత ఏర్పాటు చేశారు. మౌలిక వసతులు ఏర్పాటు చేసుకొనుట కోసం ఈ బడ్జెట్లో 12.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రతి ఒక్కరి చేతికి పని కల్పించేలా వారి కుటుంబ ఆదాయం పెంచేలా కేంద్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతుందని తెలిపారు.

కెవి సుబ్బారావు మాట్లాడుతూ ఆటో కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం ఎంతైనా చేయాల్సిన అవసరం ఉందని తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడటానికి తోడ్పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మజ్దూర్ మోర్చా మాజీ అధ్యక్షులు ప్రసాద్ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు నేరెళ్ల మాధవరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి నద్ది నాగమల్లేశ్వరి కార్యదర్శి హరి పావని రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తోకల నాగరాజు ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కుమార్ గౌడ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ రాష్ట్ర పబ్లిసిటీ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ధారా అంబేద్కర్ ఎస్టీ మోర్చా అధ్యక్షులు కుర్ర శీను మహిళా మోర్చా అధ్యక్షులు డాక్టర్ రాధా మాధవి ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ బజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు సాధు రామకృష్ణ మంత్రి సుగుణ కార్యదర్శి నారాయణరెడ్డి కోశాధికారి రమణ రావూరి లక్ష్మీనారాయణ శాస్త్రి ఓబిసి మోర్చా అధ్యక్షులు తురకా రామారావు, రిక్షా కార్మికులు పెయింట్ వర్కర్స్ కార్పెంటర్స్, మండల అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ ఫామ్ రైతులకు నూరు శాతం రాయితీ

### - పల్నాడు జిల్లా ఉద్యాన అధికారి ఐ. వెంకట్రావు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కలు ఖరీదు పై 100% రాయితీ వస్తుంది. ఒక హెక్టార్ కి గరిష్టంగా 125 మొక్కలు చొప్పున నాటుకున్నట్లయితే విదేశీ మొక్కలకు 193 రూపాయలు, దేశీయ మొక్కలకు 133 రూపాయిలు రాయితీ ఇవ్వడం జరుగుతుందని పల్నాడు జిల్లా ఉద్యాన అధికారి ఐ. వెంకట్రావు అన్నారు. గురువారం మండలం గుడిపూడి గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సును ఉద్యాన శాఖ, గోద్రెజ్ అగ్రోవేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను వినియోగించుకోవాలన్నారు. సాగు ప్రోత్సాహంలో భాగంగా అంతర పంటల సాగుకు ఒక హెక్టారుకి నాలుగు సంవత్సరాలుగాను రూ. 21వేలు మించకుండా రాయితీ ఇవ్వబడుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులు డ్రిప్ ఇరిగేషన్ ను తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. అంతేకాకుండా డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీ నుండి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్ సుభాష్ సంజయ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ అంటే నూనె పంట, మార్కెట్లో ఎప్పుడు డిమాండ్ ఉన్న పంట ప్రతి సంవత్సరం ఒక లక్ష కోట్లు ఖర్చుపెట్టి విదేశాల నుండి 150 లక్షల టన్నుల వంట నూనెను దిగుమతి చేసుకుంటు న్నారు, అలాగే పామాయిల్ మొక్క లు నాటిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్స రాల వరకు నిరంతరం దిగుబడి,



నిరంతర ఆదాయము వస్తుందన్నా రు. ఈ పంటలో తెగుళ్లు చీడపీడల సమస్యలు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. అలాగే కోతులు, అడవి పందులు బెడద, ఉండదన్నారు. ఆయిల్ పామ్ కొనుగోలులో దళారి వ్యవస్థ ఉండదు కాబట్టి నేరుగా రైతుల నుండి కంపెనీవారు రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తున్నారు. ఇతర పంటలతో పోలిస్తే పెట్టుబడి ఖర్చు పోను ఎకరాకు నికరంగా ఒక లక్ష రూపాయలు పైగా ఆదాయం వస్తుందన్నారు. మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లగడపాటి గజానన, పి. ఎ. సి. స్. చైర్మన్ గద్దె అప్పారావు , గోద్రెజ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు కె. నానీ, ఐ.జగదీశ్ గారు, రైతు సేవా కేంద్రం సిబ్బంది శాంతి శ్రీ, శంకర్ గారు, ఆయిల్ పామ్ సాగు చేయు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

## - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన ప్రజారోగ్య విభాగ ఔట్సోర్సింగ్ కార్మికులు జి.కొండమ్మ, ఇంజినీరింగ్ విభాగ ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ ఏ.చైతన్య కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ కి సంబంధించి ఒక్కొక్కరికి రూ.8 లక్షల చెక్ లను గురువారం కమిషనర్ చాంబర్ లో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ప్రజారోగ్య విభాగ ఔట్సోర్సింగ్ కార్మికులు జి.కొండమ్మ, ఇంజినీరింగ్ విభాగ ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ ఏ.చైతన్యలు ప్రమాదవశాత్తు మరణించారన్నారు. వారి కుటుంబాలకు నగర పాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాల్లో భాగంగా రూ.9 లక్షలను వారి అకౌంట్స్ లకు జమ చేయడం జరిగిందన్నారు. కార్మికులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాధిపతులను, సూపరిండెంట్లను ఆదేశించామని తెలిపారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ రాత పరీక్షను వాయిదా

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. కళ్యాణ చక్రవర్తి గుంటూరు, వారి ఆదేశాలను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారు రెగ్యులర్ ప్రాతిపాదికన పని చేయుటకు (డేటా ఎంట్రీ ఆపరేటర్), (ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్) రికార్డు అసిస్టెంట్ (రికార్డు అసిస్టెంట్) పోస్టులకు తేదీ 14.02.2026న పరీక్ష నిర్వహించుటకు నిర్ణయించడం జరిగినది. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు తేదీ : 14.02.2026 న డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్, పోస్టుకు నిర్వహించబడు రాత పరీక్షను వాయిదా వేయడం జరిగినది. తదుపరి రాత పరీక్ష తేదీని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు తెలియ చేయబడును.

### యధావిధిగా రికార్డు అసిస్టెంట్ పోస్టుకు రాత పరీక్ష...

రికార్డు అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్షలు యధావిధిగా 14.02.2026 ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు పట్టాభిపురంలో జ్యూట్ మిల్ ఎదురుగా ఉన్న టి.జె.పి.ఎస్ కళాశాలలో నిర్వహించబడును. కావున అభ్యర్థులు గమనించగలరు.

# వామపక్ష పార్టీల, అనుబంధం సంఘాల, ఆధ్వర్యంలో ఎర్ర జెండాల ప్రదర్శన



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** 1దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె లో భాగంగా వామపక్ష పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలో ఎర్ర జెండాలతో ప్రదర్శన జరిగింది. స్వాతంత్ర్యానికి ముందే బ్రిటీష వారితో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానం లో నాలుగు లేబర్ కోడ్ లుగా చట్టాన్ని సవరించి కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయంటూ ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐ యఫ్ టీ యూ, యూనియన్ లు నాయకులు,కార్మికులు అంగన్వాడీ లు పెద్ద సంఖ్యలో ప్రదర్శన లో పాల్గొని నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గురజాల నియోజక వర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పిడుగురాళ్ల మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిపిఎం పార్టీ నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, రైతుకూలీ సంఘం నాయకులు నీలాద్రి రాంబాబు, ఐ యఫ్ టీ యూ నాయకులు చెన్నయ్య, ఏఐటీయూసీ తాపీ వర్కర్స్, ఎలక్ట్రికల్ వర్కర్స్,ఆదర్శ నగర్ ఏలె వెంకట రమణ, అలకుంట శ్రీను, పణిదం కోటేశ్వరావు, నాగభూషణం, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరిలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని మంగళగిరి రూరల్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. సేకరించిన వివరాల మేరకు గురువారం తెల్లవారుజామున విజయవాడ నుండి గుంటూరు వెళుతున్న వాహనాన్ని పలువురు గోసంరక్షణ వాదులు వాహనాన్ని వెంబడించి కాజా టోల్ గేటు వద్ద అడ్డుకుని మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని స్టేషన్కు తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా గో సంరక్షణ, బిజెపి నాయకులు మాట్లాడుతూ ఓ చిన్నవాహనంలో సుమారు 25 దూడలను పెట్టి, వాటికి ఊపిరి ఆడకుండా చేయడంతో ఏడు దూడలు ఊపిరి అందక మృత్యువాత వడ్డాయని, సుమారు 12 గంటల పాటు వాటికి నీళ్లు, ఆహారం లేక సొమ్మసిల్లి పోయాయని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న గోవుల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిడమర్రు లీప్ పాఠశాలను సందర్శించిన డీ ఈ ఓ డాక్టర్ షేక్ సలీం బాషా



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నిడమర్రు లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన లీప్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా గురువారం సందర్శించారు. సందర్భంగా ఆయన పాఠశాలలోని గ్రంధాలయం, క్రీడా మైదానంతో పాటు అన్ని సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల అసెస్మెంట్ బుక్స్ ను పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం పాఠశాలలో కల్పించిన అన్ని వసతుల పట్ల ప్రజల్లో, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన కల్పించి వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా చొరవ చూపాలని, ఇందుకు పాఠశాల యాజమాన్య కమిటీ సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించబడుతున్న బుద్ధి మాంద్యము గల పిల్లల శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు ఇ టువంటి విద్యార్థులకు సహనం, ఓర్పు, దయతో విద్యాబుద్ధులు నేర్పించాలని, భవిష్యత్తులో వారు ఎవరిపై ఆధారపడకుండా వారిపనులు వారే చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు.

## పల్నాడు లో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉంది

- పంటలకు నీళ్ళివ్వలేని దుస్థితి నెలకొంది
- అడిగే నాధుడు లేడు
- కూటమి ప్రభుత్వం పై కాసు మహేష్ రెడ్డి ధ్వజం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు లో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని,గత ఏడాది పంటలు పండిన గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారని,ఈ ఏడాది పత్తి పంట తుడిచిపెట్టుకు పోయిందని,ఏదో మిర్చి పంట ఫర్వాలేదు అనుకుంటే పంటలకు నీళ్లు ఇవ్వలేని దుస్థితి లో ప్రభుత్వం ఉందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ధ్వజమెత్తారు.గురువారం పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంలోని వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు పడ్డాయని మీరే చెప్పారు, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు లు నిండటం అందరం చూశాం.. అయినా పల్నాడు ప్రాంతంలో పంటలకు వారబందీ పద్దతిలో సాగునీరు అందించే దుస్థితి ఎందుకొచ్చిందని మహేష్ రెడ్డి ప్రశ్నించారు.ఎప్పుడో మార్చి 15 తర్వాత ఏప్రిల్ నెలలో ఇచ్చే వారబందీ జనవరి నెల నుండే అమలు చేస్తుంటే అడిగే నాథుడు లేడని ఈ సందర్భంగా మహేష్ రెడ్డి విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కు అధికారులతో సమీక్ష నిర్వహించే తీరిక కూడా లేకుండా పోయిందా అంటూ మహేష్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు కోసం మన వాటా నీటిని కూడా తెలంగాణ కు పంపిస్తూ మన రైతులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా రైతులకు మేలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇక అన్నదాత సుఖీభవ అంటూ వైయస్సార్ రైతు భరోసా పేరు మార్చి రైతులకు ఇరవై వేలు పెట్టుబడి సాయం అందిస్తామని గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం రూపాయి ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని కాసు మహేష్ రెడ్డి విమర్శలు గుప్పించారు.రెండవ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం అందించిన నాలుగు వేలుతో కలిపి కేవలం పధ్నాలుగు వేలు మాత్రమే ఇచ్చిందని, మరొక పక్క ఈ ఏడాది కూడా వ్యవసాయ సీజన్ ముగిసిందని ఇంకెప్పుడు ఇస్తారని మహేష్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పెట్టుబడి సాయం అంటే రైతులకు పంటలు వేసే ముందు ఇవ్వాలని సీజన్ ముగిసిన తర్వాత కాదన్నారు.గొప్పలు చెప్పి ప్రజలను మోసం చేసిన సూపర్ సిక్స్ అమలు చేయటం లో కూటమి ప్రభుత్వం విఫలమైంది అని ధ్వజమెత్తారు.అన్నదాత సుఖీభవ సగం, తల్లి కి వందనం సగం,ఉచిత గ్యాస్ సిలిండర్ ఒక్కసారి ఇచ్చి అందులో సగం ఇలా సగం సగం ఇస్తే రేపు ప్రజలు కూడా సగం ఓట్లు వేసి ఇంటికి పంపిస్తారని కాసు మహేష్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఏదైనా స్వంతంగా తీసుకురావడం చేతకాదని మేము తీసుకువచ్చిన పనులు అరకొర పూర్తి చేసి శిలాఫలకాలు వేసుకోవడం తప్పితే ఈ పందొమ్మిది నెలల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.జల్ జీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గం లో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు మా హయాంలో రూ.250 కోట్లు మంజూరు చేయించి, పిడుగురాళ్ల పట్టణంలో 700 ఇళ్ల కు తాగునీరు అందించామని, అదేవిధంగా చాలా గ్రామాల్లో పైపు లైన్ పూర్తి చేశామని, కొన్ని గ్రామాల్లో పైపులు తీసుకువచ్చి గ్రామాల్లో ఉంచామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడీ పనులు అక్కడ నిలిపివేశారన్నారు.పులిపాడు,పెదగార్లపాడు గ్రామాల్లో మంచినీటి కోసం మేం తీసుకువచ్చిన పైపులను కొందరు తెలుగు దేశం నాయకులు అమ్ముకుంటున్నారని ఇదేం కక్కుర్తి వ్యవహారమని కాసు ధ్వజమెత్తారు.ఇప్పటికే మేం పనులు చేపట్టిన పనులకు మళ్లీ టెండర్లు పిలిచి మేం తీసువచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని,మాకేమి పట్టింపు లేదని ప్రజలకు మంచి చేస్తే చాలని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు.విలేకరుల సమావేశం లో వైసిపి సీనియర్ నాయకులు కొప్పుల సాంబయ్య, మందపాటి రమేష్ రెడ్డి, బుర్రి విజయ్ కుమార్ రెడ్డి, మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి,మునగా పున్నారావు, షేక్ జాకీర్ హుస్సేన్, కోట కృష్ణ, షేక్ టామటా సుభాని, అబ్దుల్ సత్తార్, కొప్పుల రవికుమార్,కొమరాబత్తిన విజయ్,దేవళ్ళ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరి గా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

- పాల పళ్ళు విభాగంలో పల్నాడు జిల్లా ఫస్ట్
- జత పళ్ళ విభాగంలో గుంటూరు జిల్లా ఫస్ట్



**మాచవరం మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 21 కళ్యాణ మహోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు మాచవరంలో హోరాహోరిగా జరుగుతున్నాయి. పాల పళ్ళు విభాగంలో పల్నాడు జిల్లా క్రోసూరు మండలం బయ్యారం గ్రామం చెందిన కడియం మణికంఠ ఎడ్లు 4400 అడుగుల దూరాన్ని మొదటి స్థానం, పల్నాడు జిల్లా నందలూరు కి చెందిన బిపి హార్స్ బుల్స్ ఎడ్ల జత 39 34 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా మద్దిరాల కు చెందిన పుచ్చకాయల శివపార్వతి ఎడ్లజత 3752 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానం, గుంటూరు జిల్లా పత్తిపాడు కు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎడ్ల జత 3750 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం, కృష్ణాజిల్లా వీర్లపాడుకు చెందిన సివిఆర్ బుల్స్ 37 41 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానం, కృష్ణాజిల్లా మినుగురాళ్ల కు చెందిన వివిఆర్ బుల్స్ ఎడ్ల జత 36 54 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానంలో నిలిచాయి. వరుసగా 20వేలు, 15వేలు, 12వేలు, 10వేలు, 8వేలు, 6వేలు, బహుమతులు తోపాటు షీల్డ్లు కమిటీ మెంబర్లు అందజేశారు. న్యాయ నిర్ణయితలగా తంగెడ అస్సాన్ , ఎం సురేష్ హుస్సేన్ పురం నంద్యాల జిల్లా వ్యవహరించారు. జత పళ్ళ విభాగంలో....... గుంటూరు జిల్లా వేట పాలెం చెందిన ఆర్కే బుల్స్ ఎడ్ల జత 31 65.11అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానం, మాచవరం మండలం మల్లవోలు, కొత్తపాలెం కంబైన్డ్ ఎ డ్ల జత3074.7 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానం, పల్నాడు జిల్లా కోప్పూరి లింగాల గ్రామం నాయుడు ఎడ్ల జత 2770 అడుగుల దూరాన్ని లాగే తృతీయ స్థానం, ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన పగడాల వీర స్వాములు ఎడ్ల జత 27 43.7 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం, పల్నాడు జిల్లా గోవిందపురం చెందిన వెంకయ్య ఎడ్ల జత 24 48.6 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానం, పల్నాడు జిల్లా సత్తెనపల్లి కి చెందిన కృష్ణమందన్ ఎడ్ల జత 2432.11 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానం, పల్నాడు జిల్లా ఫిరంగిపురం కు చెందిన కేఎన్బుల్స్ ఎడ్ల జత 2163.3 అడుగుల దూరాన్ని రాగి ఏడో స్థానంలో నిలిచాయి. వరుసగా 25వేలు, 20వేలు, 18వేలు, 15వేలు, 12వేలు, 10వేలు, 8వేలు బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూత్, కమిటీ తదితరులు పాల్గొన్నారు.